నిరాశ్రయులకు అండగా..

- ఎన్‌యూఎల్‌ఎం ఆధ్వర్యంలో రెండు షెల్టర్ హోంల నిర్వహణ
- చలి తీవ్రత నేపథ్యంలో పేదలకు ఉపయోగకరం


రిమ్స్ షెల్టర్ హోంలో ఏర్పాటు చేసిన బెడ్స్


తాంసి బస్టాండ్ వద్ద షెల్టర్ హోం

కైలాస్‌నగర్: ఎలాంటి ఆధారం లేని వారు, భిక్షాటన చేస్తూ.. రైల్వే, బస్టాండ్‌లో కాలం వెల్లదీసే నిరాశ్రయుల వసతికి మెప్మా అండగా నిలుస్తోంది. జాతీయ పట్టణ జీవనోపాధుల మిషన్ (ఎన్‌యూఎల్‌ఎం)ఆధ్వర్యంలో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన షెల్టర్ హోంలు వారికి వసతి కల్పించనున్నాయి. చాలా మందికి ఈ విషయం తెలియక, కేంద్రాలు ఎక్కడున్నాయనే సమాచారం లేక వానకు తడుస్తూ.. చలికి వణుకుతున్నారు. అలాంటి వారికి చలి తీవ్రత పెరిగిన నేపథ్యంలో ఈకేంద్రాలు ఎంతో దోహదపడనున్నాయి.

ఆశ్రయంతో పాటు వసతులు..

నిరాశ్రయులకు ఉచితంగా వసతి కల్పించాలనే ఉద్దేశంతో జాతీయ పట్టణ జీవనోపాధుల మిషన్ (ఎన్‌యూఎల్‌ఎం)ఆధ్వర్యంలో రెండు షెల్టర్ హోంలను ఏర్పాటు చేశారు. రిమ్స్ ఆసుపత్రిలో రూ.50 లక్షల వ్యయంతో 50 పడకల సామర్థ్యంతో కూడిన షెల్టర్ హోం నిర్మించారు. ఇందులో పురుషులకు 25, మహిళలకు 25 చొప్పున పడకలు కేటాయించారు. అలాగే తాంసి బస్టాండ్ వద్ద రూ.30 లక్షల సామర్థ్యంతో 30 పడకల సామర్థ్యంతో కూడిన మరో షెల్టర్ హోంను నిర్మించారు. నిరాశ్రయులతో పాటు ప్రయాణాల కోసం సుదూర ప్రాంతాల నుంచి వచ్చి బస్సు, రైలు తప్పిపోయిన వారు, వైద్యం కోసం రిమ్స్‌కు వచ్చిన రోగుల సహాయకులు ఇబ్బంది పడకుండా వసతి కల్పించనున్నారు. అలాగే తాగునీరు, మరుగుదొడ్లు, ఫ్యాన్లు వంటి వసతులను కల్పించనున్నారు.

మెప్మా ఆధ్వర్యంలో నిర్వహణ

ఈ షెల్టర్ హోంలను పట్టణ పేదరిక నిర్మూలన సమాఖ్య (మెప్మా) ఆధ్వర్యంలో పట్టణ మహిళ సమాఖ్య నిర్వహిస్తోంది. వీటి నిర్వహణకు ఏడాదికి రూ.6 లక్షలను ప్రభుత్వం చెల్లిస్తోంది. ఈనిధులతో ఆయా హోంల్లో వసతులను కల్పించనున్నారు. ఒక్కో కేంద్రంలో మేనేజర్, కేర్ టేకర్, అటెండర్ ముగ్గురు చొప్పున ఆరుగురిని నియమించనున్నారు. వీరిలో ఒక్కొక్కరికి రూ.8 వేల నుంచి పది వేల వరకు వేతనాలను చెల్లించనున్నారు.

సద్వినియోగం చేసుకోవాలి



నిరాశ్రయులకు వసతిని కల్పించాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఈ షెల్టర్ హోంలను ఏర్పాటు చేసింది. ఈ కేంద్రాల్లో ఆశ్రయం పొందేవారికి ఎలాంటి ఇబ్బంది కలుగకుండా అన్ని వసతులు కల్పించాం. ఆధారం లేనటువంటి వారు ఈ కేంద్రాలను సద్వినియోగం చేసుకుని వసతి పొందవచ్చు.

– ఉమాదేవి, పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు, ఆదిలాబాద్

మహిళల సంక్షేమానికి పెద్దపీట

- ఆదిలాబాద్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న


ప్రచారంలో పాల్గొన్న ప్రజలు


గుర్రపు స్వారీ చేస్తున్న జోగు రామన్న

ఆదిలాబాద్‌టౌన్: మహిళల సంక్షేమానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఆదిలాబాద్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న అన్నారు. శనివారం విద్యానగర్, సంజయ్‌నగర్ కాలనీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఓపెన్‌టాప్ జీపులోంచి ప్రజలకు అభివాదం చేస్తూ.. ముందుకు సాగారు. కొద్దిసేపు గుర్రపు స్వారీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చాక ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలను అమలు చేస్తామన్నారు. సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా మహిళలకు రూ. 3వేలు భృతి అందిస్తామన్నారు. కొందరూ మత విద్వేషాలు రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకునే ప్రయత్నాలు చేస్తున్నారని, కార్యక్రమంలో కౌన్సిలర్లు బడాల సుజాత, లక్ష్మణ్, నాయకులు శివకుమార్, సృజన్, మెట్టు ప్రహ్లాద్, చిన్న పటేల్ పాల్గొన్నారు.

రైతుబంధు అడ్డుకున్న వారిని తరిమికొట్టాలి

కై లాస్‌నగర్: రైతుబంధును అడ్డుకునే కాంగ్రెస్ నాయకులను తరిమికొట్టాలని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఆదిలాబాద్ పట్టణంలోని జైజవాన్ నగర్, మహాలక్ష్మివాడ కాలనీల్లో పర్యటించారు. ఇంటింటికీ తిరుగుతూ ఈవీఎంలో కారు గుర్తు, సీరియల్ నెంబర్‌ను వివరించారు. రైతుబంధు నగదు విడుదలకు ఈసీ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినా.. కాంగ్రెస్ అడ్డుకునే ప్రయత్నాలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు సంద నర్సింగ్, పందిరి భూమన్న, రోకండ్ల రమేశ్, రంగినేని శ్రీనివాస్, గోలి శంకర్ పాల్గొన్నారు

బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

జైనథ్: తెలంగాణను పదేళ్ల పాటు అభివృద్ధి పథంలో నడిపించిన బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్ అన్నారు. శనివారం మండలంలోని కూర గ్రామంలో ఏర్పాటు చేసిన చేరికల కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. పలువురు యువకులు, గ్రామస్తులు బీఆర్‌ఎస్‌లో చేరగా.. కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఎమ్మెల్యే జోగు రామన్న హయాంలోనే ఆదిలాబాద్ అభివృద్ధి చెందిందన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి, నాయకులు సర్పన్ లింగారెడ్డి, జోగు మహేందర్ పాల్గొన్నారు.

ఆదిలాబాద్: తెలంగాణ ఉద్యమంలో విద్యార్థుల బలిదానాలకు కారణమైన కాంగ్రెస్ నాయకులు అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి రావడం సిగ్గు చేటని బీఆర్‌ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు విజ్జగిరి నారాయణ అన్నారు. పట్టణంలోని 10వ, 11వ వార్డుల్లో శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కౌన్సిలర్ పవన్ నాయక్ పాల్గొన్నారు.

సొమ్ము కేంద్రానిది.. సోకు రాష్ట్రానిది

- ఆదిలాబాద్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి పాయల్ శంకర్

జైనథ్: కేంద్ర ప్రభుత్వ నిధులతో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వం, సొమ్ము ఒకరిది.. సోకొకరిది అన్న చందంగా వ్యవహరిస్తోందని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి పాయల్ శంకర్ విమర్శించారు. శనివారం జైనథ్ మండల కేంద్రంతో పాటు పిప్పల్‌గావ్, ఖాప్రి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక నాయకులు డప్పు వాయిద్యాలు, మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా పలువురు బీజేపీలో చేరగా.. కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామాల్లో వేసిన రోడ్లు, నిర్మించిన శ్మశాన వాటికలు, పల్లె ప్రకృతి వనాలు అన్ని కూడా కేంద్రం నిధులతో చేపట్టినవేనన్నారు. ఎమ్మెల్యే జోగు రామన్న ఆదిలాబాద్ అభివృద్ధికి చేసిందేమి లేదన్నారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


పార్టీలోకి ఆహ్వానిస్తున్న పాయల్ శంకర్

ఏ పార్టీకి మద్దతివ్వడం లేదు

ఎదులాపురం: టీడీపీ ఏ పార్టీకి మద్దతు ఇవ్వడం లేదని జిల్లా కార్యాలయ కార్యదర్శి రాము అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కొన్ని అనివార్య కారణాలతో పోటీ చేయడం లేదన్నారు. కొంత మంది టీడీపీ నాయకులు కాంగ్రెస్ మద్దతు ఇస్తున్నట్లు ప్రకటన చేశారని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇందులో టీడీపీ జిల్లా కార్యదర్శి జి.ఒమన్న, పతిహారా ప్రభాకర్, లస్మన్న, ఆరె రాజన్న, నరేందర్, అశోక్, రాకేశ్, వంశీ, గణేశ్, శివకుమార్ పాల్గొన్నారు.

ఉంగరం గుర్తుకు ఓటేసి గెలిపించండి

- స్వతంత్ర అభ్యర్థి అల్లూరి సంజీవరెడ్డి

ఆదిలాబాద్‌రూరల్: ఉంగరం గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని స్వతంత్ర అభ్యర్థి అల్లూరి సంజీవ్ రెడ్డి అన్నారు. మావల మండలంలోని బట్టిసావర్గం గ్రామంలో శనివారం కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షుడు సాజిద్ ఖాన్, మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాతలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి సీఆర్ఆర్ రాజకీయ వారసుడనైన తనను పార్టీ ఆదరించకపోయినా, ప్రజలు ఆదరించి గెలిపించాలని కోరారు. ఇంటింటికీ తిరుగుతూ తనను గెలిపించాలని ఓటు అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..


మాట్లాడుతున్న అల్లూరి సంజీవరెడ్డి

అన్నివర్గాల వారికి సంక్షేమ ఫలాలు

- బోథ్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్

నేరడిగొండ/తాంసి/ఇచ్చోడ: బీఆర్‌ఎస్ అధికారంలోకి వస్తేనే అన్నివర్గాల ప్రజలు సంక్షేమ ఫలాలు అందుతాయని బోథ్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ అన్నారు. శనివారం నేరడిగొండ మండల కేంద్రంతో సవర్గాం, పెద్దబుగ్గారం, చిన్న బుగ్గారం, కుంటాల, వెంకటాపూర్, మాధపూర్, వాగ్ధారి, కుప్టి, కుమారి, తర్నం, భీంపూర్ మండలంలోని పిప్పల్‌కోటి, ఇచ్చోడ మండలంలోని నవేగావ్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారుగుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎన్నికలప్పుడు వచ్చే కాంగ్రెస్, బీజేపీ నాయకులను నమ్మవద్దన్నారు. కార్యక్రమాల్లో నేరడిగొండ ఎంపీపీ రాథోడ్ సజన్, పెంట వెంకటరమణ, మాజీ జెడ్పీటీసీ గడ్డం భీంరెడ్డి, సాబ్లే నానక్‌సింగ్, ఏలేటి రవీందర్ రెడ్డి, గంగయ్య, నాగయ్య, ఎంపీపీ సంతోష్, అఫ్రోజ్, అనిల్, అశోక్, ఇచ్చోడ మండల కన్వీనర్ ఏనుగు కృష్ణారెడ్డి, గాడ్గే సుభాష్, పాండురంగ్, నర్వడే రమేశ్ పాల్గొన్నారు.


నేరడిగొండ: ప్రచారం చేస్తున్న అనిల్ జాదవ్

తలమడుగు: ఎన్నికల్లో అనిల్ జాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్‌ఎస్ ఇన్‌చార్జి మాజీ ఎంపీ గొడం నగేశ్ అన్నారు. శనివారం తలమడుగు మండలంలోని సుంకిడి, కుచులపూర్, అర్లీ, గ్రామాల్లో ప్రచారం చేశారు. బీఆర్‌ఎస్‌తోనే బోథ్ నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమన్నారు. కార్యక్రమంలో వసంత్ రెడ్డి, వెంకటేశ్, సర్పంచ్ మహేందర్ యాదవ్, కేదరేశ్వర్‌రెడ్డి, నారాయణరెడ్డి, చంద్రకాంత్, ప్రభాకర్, ఆశన్న యాదవ్, ప్రకాష్ పాల్గొన్నారు.

బోథ్: బోథ్, కనుగుట్ట, సంపత్‌నాయక్ తండా, సొనాలతో బీఆర్‌ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించారు. సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని, మళ్లీ కేసీఆర్‌ను గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమాల్లో అల్లకొండ ప్రశాంత్, బొడ్డు శ్రీనివాస్,చ సుభాష్, లింగారెడ్డి, బోనగిరి సత్యనారాయణ, కనుగుట్ట శ్యామల రమేశ్, రవీందర్, బుచ్చన్న, సునీత, సకారాం పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన కేసీఆర్

- బోథ్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి 'సోయం'

తాంసి: రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని బోథ్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సోయం బాపూరావు అన్నారు. శనివారం మండలంలోని వామన్‌నగర్, అంబుగాం, గిరిగాం, లీంగూడ, అట్నంగూడ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీజేపీతోనే తెలంగాణ అన్నివిధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. కమలం పువ్వు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సామ సంతోష్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, పోచ్చన్న, సుభాష్, మహేందర్, భారత్, రాజు, అనీష్ రెడ్డి, ఇంద్రదేవ్ పాల్గొన్నారు.

నేరడిగొండ/బోథ్: బీజేపీతోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సోయం బాపూరావు తనయుడు సోయం వెంకటేశ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అలాగే బోథ్ మండలంలోని పొచ్చెర, బోథ్‌లో సోయం బాపూరావ్ కూతురు కృష్ణవేణిలు ఎన్నికల ప్రచారం చేశారు. బీఆర్‌ఎస్ మాయ మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సోనయ్య, హీరాసింగ్, తొడసం శంకర్, భాక్రే శేఖర్, గంగాధర్, మాజీ ఎంపీపీ గంగుల లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.


తాంసి: ప్రచారం చేస్తున్న సోయం బాపూరావు

బోథ్: బోథ్‌లో బీజేపీ గెలుపు ఖాయమైందని బోథ్ బీజేపీ అభ్యర్థి సోయం బాపూరావ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో పాటు నిగిని, బాబెర తండా, కంటెగాం, మర్లపెల్లి గ్రామాల్లో ప్రచారం చేశారు. ఇంటింటికీ తిరుగుతూ బీజేపీకి ఓటు వేయాలని కోరారు. అర్హులైన ప్రతిఒక్కరికీ పథకాలు అందాలంటే బీజేపీకి ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

ఆదివాసీలకు అండగా నిలుస్తా

- ఖానాపూర్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్‌నాయక్

కడెం: తనను ఆశీర్వదించి గెలిపిస్తే ఆదివాసీలకు అండగా నిలుస్తానని ఖానాపూర్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్‌నాయక్ అన్నారు. మండలంలోని కొండుకూర్ గ్రామంలోని ఫంక్షన్‌హాల్‌లో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మారుమూల గూడేల్లో సౌకర్యాలు కల్పిస్తానని తెలిపారు. ఇటీవల ప్రమాదవశాత్తు ఇళ్లు దగ్ధమైన మండలంలోని పాండ్వపూర్‌కు చెందిన ఆర్సం శేఖర్ కుటుంబాన్ని పరామర్శించారు. జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, జీవన్ రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు వేణు, సర్పంచులు, నాయకులు స్టీఫేన్ ఉన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

మండలంలోని లక్ష్మీసాగర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యుడు బుర్ర రవిగౌడ్ శనివారం ఖానాపూర్‌లో జాన్సన్‌నాయక్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఇందులో ఉప సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు ముడికే మల్లేశ్‌యాదవ్, తదితరులు ఉన్నారు.


మాట్లాడుతున్న ఎన్‌ఆర్‌ఐలు

ఖానాపూర్: గుర్తుల గుర్తుంచుకో రామక్క..గులాబీల జెండాలే రామక్క అంటూ బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు పరిమి సురేశ్, కౌన్సిలర్ పరిమి లత ఆధ్వర్యంలో పట్టణంలో మహిళలు శనివారం ఆడిపాడారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి జాన్సన్‌నాయక్‌ను గెలిపించాలని కోరుతూ స్థానిక ప్రధాన కూడళ్ల వద్ద ప్రచారం చేశారు. నాయకులు నేత శ్యామ్, డా.కే హెచ్ ఖాన్, గణేశ్, రాధ, ఫైసల్, వాసేఖాన్, తదితరులు ఉన్నారు.

జాన్సన్ గెలిస్తే మెరుగైన ఉపాధి అవకాశాలు

ఖానాపూర్: బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భుక్య జాన్సన్‌నాయక్ గెలిస్తే నియోజకవర్గ యువతకు మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఎన్ఆర్ఐలు పేర్కొన్నారు. పట్టణంలోని జాన్సన్ నాయక్ క్యాంప్ కార్యాలయంలో శనివారం వారు విలేకరులతో మాట్లాడారు. జాన్సన్‌నాయక్ గెలిస్తే జన్నారం మండలంలో ఒక ప్రభుత్వ పాఠశాలను దత్తత తీసుకోవడంతోపాటు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఇంటర్నేషనల్ స్థాయి ప్రైవేటు పాఠశాలలు, కాల్‌సెంటర్, పరిశ్రమలు ఏర్పాటు చేస్తామన్నారు. ఎన్ఆర్ఐలు డేవిడ్ మిలక్, శివ కాలేరు, రఘుపతిరెడ్డి, డి.శివ, శ్రీపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిర్భయంగా ఓటుహక్కు వినియోగించుకోవాలి

గుడిహత్నూర్: ఓటర్లు తమ ఓటుహక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని ఎస్సై ఇమ్రాన్ తెలిపారు. మండల కేంద్రంలో బీఎస్ఎఫ్ జవాన్లతో కలిసి కవాతు నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, శాంతియుతంగా ప్రజలందరూ ఓటుహక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. పోలీసు సిబ్బంది, బీఎస్ఎఫ్ ఆఫీసర్ ఆశిష్, జవాన్లు పాల్గొన్నారు.


గుడిహత్నూర్‌లో..


ఉట్నూర్‌రూరల్: కవాతు చేస్తున్న జవాన్లు

ఉట్నూర్‌రూరల్: అసెంబ్లీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు మండలంలోని లక్కారంలో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహిస్తున్నట్లు ఉట్నూర్ సీఐ రామకృష్ణ అన్నారు. శనివారం ప్రధాన వీధుల గుండా కవాతు నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో బీఎస్ఎఫ్ బలగాలు, జిల్లా సాయుధ పోలీసులు, ఎస్సై మనోహర్, సిబ్బంది పాల్గొన్నారు.

బోథ్: మండల కేంద్రంలో బీఎస్ఎఫ్ జవాన్లతో కలిసి పోలీసులు కవాతు నిర్వహించారు. ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా, ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు సహకరించాలని బోథ్ సీఐ భీమేష్, ఎస్సై రాము కోరారు.

ఇచ్చోడ: ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహించేందుకు కేంద్ర బలగాలతో కవాతు నిర్వహిస్తున్నట్లు ఇచ్చోడ సీఐ చంద్రశేఖర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో కేంద్ర బలగాలతో ప్రధాన విధుల గుండా కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. ప్రజలు పోలీసులకు, ఎన్నికల అధికారులకు సహకరించాలన్నారు. 80 మంది జవాన్లు ఇచ్చోడ సీఐ కార్యాలయానికి వచ్చినట్లు తెలిపారు. అవసరం ఉన్న పోలింగ్ కేంద్రాలకు వారిని పంపనున్నట్లు పేర్కొన్నారు. కవాతులో ఇచ్చోడ, సిరికొండ ఎస్సైలు నరేశ్, శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

నేరడిగొండ: ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించేలా ప్రతిఒక్కరూ సహకరించాలని ఎస్సై సాయన్న అన్నారు. శనివారం మండల కేంద్రంలో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. గ్రామాల్లో ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసుల ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కేంద్ర బలగాలు, నేరడిగొండ పోలీసులు పాల్గొన్నారు.

పోలింగ్ చీట్టీలు పంపిణీ

ఇంద్రవెల్లి: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి పోలింగ్ చీట్టీలు పంపిణీ చేశారు. శనివారం మండలంలోని సుందర్‌నగర్, హీరపూర్, రమాయినగర్, భగత్‌సింగ్‌నగర్, ఏమాయికుంట గ్రామాల్లో బీఎల్‌వోలు కోవ దేవుబాయి, రాజేశ్వరిలు ఓటర్లకు పోలింగ్ చీట్టీలు పంపిణీ చేశారు. ఓటుహక్కు వినియోగంపై ఓటర్లకు అవగాహన కల్పించారు.

నేడు రాజ్యాంగ దినోత్సవం

ఆదిలాబాద్‌రూరల్: ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు సమితి జిల్లా కన్వీనర్ అల్లూరి భూమన్న, అధికార ప్రతినిధి రత్నజాడే ప్రజ్ఞాకుమార్ ప్రకటనలో తెలిపారు. అంబేద్కర్ వాదులు, అభ్యుదయవాదులు, రాజ్యాంగం పట్ల గౌరవ మర్యాదలు కలిగిన అన్ని కులాల సంఘాల నాయకులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

రాజ్యాంగంపై అవగాహన ఉండాలి

నేరడిగొండ: భారత రాజ్యాంగం గురించి విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలని బోథ్ జూనియర్ సివిల్ జడ్జి బి.హుస్సేన్ అన్నారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని బోథ్ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని బుగ్గారం బాలికల పాఠశాలలో సమావేశం నిర్వహించారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 73 సంవత్సరాలు పూర్తవుతుందన్నారు. బాల కార్మిక నిర్మూలన, విద్యాహక్కు, సమానత్వపు హక్కు, మహిళలకు సంబంధించిన చట్టాల గురించి వివరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సెక్రెటరీ పంద్రం శంకర్, న్యాయవాది కుమ్మరి విజయ్, ప్రిన్సిపాల్ కృష్ణవేణి, పీసీ మోహన్, లీగల్ సర్వీసెస్ ప్రవంతి, సంగీత పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న జడ్జి బి.హుస్సేన్

'కోవ లక్ష్మిని గెలిపించాలి'

నార్నూర్: ఆసిఫాబాద్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవలక్ష్మిని గెలిపించాలని ఐడీసీ చైర్మన్ వేణుగోపాలచారి అన్నారు. శనివారం మండలంలోని జామ్డా, తాడిహత్నూర్, గుంజాల, భేతాల్‌గూడ, బలాన్పూర్, సోనాపూర్, గంగాపూర్, మాన్కాపూర్, రాజులగూడ, ఖైర్‌డట్వా గ్రామాల్లో అభ్యర్థి కోవ లక్ష్మి, జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్‌తో కలిసి ప్రచారం చేశారు. 50 ఏళ్లలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు చేయలేని అభివృద్ధిని బీఆర్‌ఎస్ ప్రభుత్వం తొమ్మిదేళ్లలో చేసి చూపిందన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కనక మోతుబాయి, వైస్ ఎంపీపీ జాదవ్ చంద్రశేఖర్, తొడసం నాగోరావు, సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు ఉర్వేత రూప్‌దేవ్, బానోత్ గజానంద్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలను అమలు చేస్తాం

తలమడుగు/తాంసి: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని బోథ్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడే గజేందర్ అన్నారు. శనివారం తలమడుగు మండలంలోని రుయ్యాడి, అర్లి, తాంసి మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతీ మహిళకు రూ. 2500, రూ. 500లకే సిలిండర్, ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడం జరుగుతుందన్నారు. 200 యూనిట్లు ఉచిత విద్యుత్, ఇల్లు లేని వారికి ఇంటి స్థలం ఇస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కార్యక్రమాల్లో జెడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి, ఎంపీపీ కల్యాణం లక్ష్మి రాజేశ్వర్, ప్రకాష్ రావు, సాంబశివ్, సంజీవరెడ్డి జెడ్పీటీసీ గణేష్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రామన్న యాదవ్, రాకేశ్, గంగారెడ్డి పాల్గొన్నారు.

నేరడిగొండ/బోథ్: నేరడిగొండ మండలంలోని వడూర్, నేరడిగొండ, గుత్పాల, కిష్టాపూర్, బోథ్ మండలంలోని దన్నూర్, మర్లపెల్లి, కరత్వాడ, కుచులాపూర్ గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఆడె గజేందర్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఆయా కార్యక్రమాల్లో ఆడె వసంత్‌రావు, ఏలేటి రాజశేఖర్ రెడ్డి, చిన్న రమేశ్ రెడ్డి, పరశురాం, రాంపెద్దబాపు, ఆడె జనార్దన్, చందర్ రెడ్డి, రజియా బేగం, అహ్మద్ పాల్గొన్నారు.


తలమడుగు: మాట్లాడుతున్న ఆడే గజేందర్

టి, వినయ్‌రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ఇంద్రారెడ్డి, జితేందర్ రెడ్డి, రజియా బేగం, అహ్మద్ పాల్గొన్నారు.

గుడిహత్నూర్: మండలంలోని తోషం, తోషంతండా గ్రామాల్లో ఆడే గజేందర్ ప్రచారం చేశారు. ఆయన వెంట నరేశ్‌జాదవ్, బాలాజీ సోంటక్కే, అంకతి రవీందర్, మ ల్యాల కరుణాకర్, చట్ల మహేందర్, ఆవుల రమేశ్, ఆరీఫ్, షాహీద్ పాల్గొన్నారు.

కలిసికట్టుగా పని చేయాలి

బేల: అసెంబ్లీ ఎన్నికల్లో బూత్ కమిటీ, శక్తి కమిటీ సభ్యులు కలిసికట్టుగా పనిచేయాలని, మధ్యప్రదేశ్ మంత్రి శైలేంద్ర బరువా అన్నారు. శనివారం మండల కేంద్రంలోని గణేష్‌గార్డెన్‌లో బూత్, శక్తి కమిటీ నాయకులతో సమావేశమయ్యారు. ప్రతి గ్రామంలోని పోలింగ్‌బూత్ పరిధిలో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ప్రచారం చేయాలన్నారు. సమావేశంలో మండల అధ్యక్షుడు దత్తా నిక్కమ్, బోయర్ విజయ్, ఠాక్రే మురళీధర్, పెందుర్ రాందాస్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మంత్రి శైలేంద్ర బరువా